


## వర్షాలకు కుంగిన మాలన్ గొంది బ్రిడ్జి


# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ ఆదివారం | 10 ఆగస్టు 2025 | ■ 10 పేజీలు





# ఆదివాసీ వేడుక

■ గూడెం, తండాల్లో పండుగ వాతావరణం
■ కుమ్రం భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళి
■ పాల్గొన్న ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు
■ సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాలి
■ ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా
■ ఆదివాసీలు విద్యాపరంగా అభివృద్ధి చెందాలి
■ సంప్రదాయాలు ఎంతో గొప్పవి : ఐటీడీఏ పీవో..
■ వైభవంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

ఏజెన్సీ ప్రాంతాల్లోని గూడేలు, తండాలు, మారుమూల పల్లెల్లోనూ ప్రపంచ ఆదివాసీ దినోత్సవం అంగరంగ వైభవంగా కొనసాగింది. శనివారం ఉదయం నుంచే అడవిబిడ్డలు గిరిజన సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీలు తీశారు. జెండాలు ఆవిష్కరించారు. కుమ్రం భీం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాలీకోమ్ వాయిస్తూ, డప్పు చప్పుళ్ల సంప్రదాయ నృత్యాలు చేశారు. జై ఆదివాసీ.. జై జై ఆదివాసీ నినాదాలతో హోరెత్తించారు. ఉట్నూర్ మండల కేంద్రంలో రాయిసెంటర్, తుడందెబ్బ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షిషా ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి పూలామాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సమావేశ మందిరంలో కలెక్టర్ మాట్లాడారు. గతంలో కుమ్రం భీం లాంటి మహనీయులు ఆదివాసీల సమస్యలపై ఎన్నో పోరాటాలు చేశారని గుర్తు చేశారు. గిరిజనుల సంస్కృతీ సంప్రదాయాలు గొప్పవన్నారు. వాటిని నేటి తరానికి అందించాల్సిన బాధ్యత పెద్దలపై ఉందన్నారు. గిరిజనుల సమస్యలను ప్రభుత్వానికి విన్నవించి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.




### తిరిగి దాడి చేయడానికి

## ఏమాత్రం ఆలోచించం

■ రాజ్ గోండు సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు సోయం
■ ఆదివాసీ గిరిజనులపై దాడి చేయడం హేయమైన చర్య
■ మంచిర్యాల జిల్లా జన్నారంలో ఆదివాసీలపై అటవీ అధికారుల దాడి చేసి.. వారిపై కేసులు నమోదు చేశారు..
■ అటవీ అధికారులు దాడులు మానుకోవాలి..
■ లేదంటే మేము తిరిగి దాడులు చేస్తామని హెచ్చరిక
■ జీవో 49 రద్దు కోసం ఐక్యపోరాటానికి సిద్ధం కావాలి

ఆదివాసీ గిరిజనులపై దాడి చేయడం హేయమైన చర్యగా మాజీ ఎంపీ, రాజ్ గోండు సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు సోయం బాబురావు అభివర్ణించారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవంలో పాల్గొని మాట్లాడారు. మంచిర్యాల జిల్లా జన్నారంలో ఆదివాసీలపై ఫారెస్ట్ అధికారులు దాడి చేసి.. వారిపై అక్రమ కేసులు పెట్టారని మండిపడ్డారు. ఆదివాసీ గిరిజనులపై ఫారెస్ట్ అధికారుల దాడులు ఆపాలని డిమాండ్ చేశారు. లేకపోతే మేము తిరిగి దాడులు చేస్తామని హెచ్చరించారు. ఇలాంటి వాటికి పోలీసులు సహకరించొద్దని కోరారు. ఆదివాసీలు ఐక్యం గా ఉండి.. జీవో నెంబర్ 49 రద్దు కోసం పోరాటం చే యాలని పిలుపునిచ్చారు. ప్రతి ఆదివాసీ బిడ్డ తమకున్న హక్కులు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.



# ఆత్మీయ.. అనుబంధం

■ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఘనంగా రక్షాబంధన్ ■ తమ సోదరులకు రాఖీలు కట్టిన ఆడపడుచులు
■ తాండూర్‌లో వృక్షాబంధన్ ■ భక్తి శ్రద్ధలతో యజ్ఞోపవీతధారణ ■ ప్రయాణికులతో కిక్కిరిసిన బస్టాండ్లు..

అన్నాదమ్ముళ్లు.. అక్కాచెల్లెల్ల ఆత్మీయ అనుబంధానికి ప్రతీక రాఖీ.. నేను నీకు రక్షా.. నువ్వు నాకు రక్ష అనే నానుడితో ఒకరికొకరు ప్రేమానురాగాలను పంచుకునే పండుగ వేడుకలను శనివారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. సుదూర ప్రాంతాల నుంచి సైతం వచ్చి అన్నాతమ్ముళ్లకు రాఖీలు కట్టి మధురమైన తీపిని పంచారు. ప్రజలతోపాటు పలువురు రాజకీయ నేతలు, అధికారులు సైతం వేడుకల్లో పాలుపంచుకొన్నారు. కాగా, వివిధ ప్రాంతాల నుంచి భారీగా తరలివచ్చిన మహిళలు, యువతులతో ఆర్టీసీ బస్సులు కిక్కిరిసిపోయాయి. బస్సుల్లో రద్దీ అధికంగా ఉండడంతో ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించారు.

### ఇందిరా సౌర గిరిజల వికాసం..

## వేగవంతం చేయాలి

■ ఏజెన్సీ ప్రాంత అధికారులు ఆయా జిల్లాలోని ఆర్ఓఎఫ్ భూముల వివరాలను పంపండి..
■ జిల్లా కలెక్టర్ల వీడియోకాన్ఫరెన్సులో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశం..




### రాఖీ కట్టించుకుని

## వస్తుండగా యాక్సిడెంట్

■ బైక్‌ను ఢీకొట్టిన కంటెయినర్ లారీ
■ నిజామాబాద్ జిల్లా నవీపేట్ వద్ద ఘటన
■ మృతుడు బాసరకు చెందిన యువకుడు
■ పండగ రోజు బాసరలో విషాదం ఛాయలు



# బురద కష్టాలు

వర్షాలు గొల్లఘాట్ గ్రామస్థులకు కష్టాల్ని తెచ్చిపెట్టాయి. మండలంలోని ఈ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి కొద్ది పాటి వర్షం పడగానే పూర్తిగా బురద మయమై రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ గ్రామానికి రోడ్డు లేక ఆర్టీసీ బస్సును ఎరగవు. ఇప్పటివరకు ఆటోలు, ద్విచక్ర వాహనాలే ప్రధాన రవాణా మార్గం. కానీ వర్షాల నేపథ్యంలో ఆ ఆటోలు కూడా రావడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు.

వివరాలు 7లో



# ఆదివాసీల సంస్కృతీ సంప్రదాయాలు ప్రత్యేకమైనవి

## లచ్చు పటేల్ గూడెంలో ఆదివాసీ దినోత్సవం



**తాండూర్, ఆగస్టు 9 (ప్రభాత సమాచారం)**

తాండూరు మండలంలోని నర్సాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోగల లచ్చు పటేల్ గూడలో శనివారం తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తాండూరు మండల కన్వీనర్ పత్రం బాజీరావు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ తాండూరు మండల కార్యదర్శి దాగం రాజారాం పాల్గొని ఆదివాసీలకు శుభాకాంక్షలు తెలిపారు. వీరు మాట్లాడుతూ ఆదివాసి హక్కుల రక్షణ కోసం అన్ని దేశాలు కృషి చేయాలని కోరారు. 1994 సంవత్సరంలో ఐక్యరాజ్యసమితి ఆగస్టు 9ని ప్రపంచ ఆదివాసి దినోత్సవంగా ప్రకటించిందన్నారు. 1995 నుండి ప్రపంచంలోని అనేక దేశాలలో ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహిస్తున్న మన దేశంలో మాత్రం పాలకులు ఆదివాసులను పట్టించుకోవడంలేదని విమర్శించారు. అనేక పోరాటాల ఫలితంగా వచ్చిన అటవీ హక్కుల చట్టం, 1-/70 చట్టం, దేశ చట్టం 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం ఒక ఆదివాసి తన సాగు భూమి రిజర్వ్ ఫారెస్ట్ లో ఉన్న వైల్డ్ లైఫ్ ఫారెస్ట్ లో ఉన్న హక్కు పత్రం ఇవ్వాలని కోరారు. ఆదివాసుల హక్కుల అభివృద్ధికి పాటుపడాలని చట్టంలో ఉందని దీనిని ఎవరు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసి గిరిజనులను అడవి నుంచి ఖాళీ చేయించి అడవులను కార్పొరేట్లకు కట్టు పెట్టడం కోసం పెద్ద ఎత్తున కుట్ర జరుగుతుందని ఆరోపించారు. జీవో 49 ఆదివాసులకే కాదు జిల్లా ప్రజలకు కూడా నష్టం చేకూరుస్తుందన్నారు. దీనిని పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఫారెస్ట్ అధికారులు, ప్రభుత్వాలు గిరిజనులపై దాడులు చేస్తే భవిష్యత్తులో పోరాటాలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీలు సోయం జంగు, ఆత్రంజంగు, కొట్నాక శ్యామ్రావు, బుజ్జి రావు, ఆత్రం అనిల్ కుమార్, ఆత్రం జలపతిరావు సోయం పార్వతి రావు, ఆత్రం భీమ్రావు, కేంద్రం కవిత, ఆత్రం జంగు భాయ్, ప్రమీల, లక్ష్మి, సోయం ఈశ్వరి, సోయం అర్జు బాయ్, కురిసింగే జిందర్ సాబ్, సోయం సంతోష్, బొల్లం రాజేశం తదితరులు పాల్గొన్నారు.

**గోండుగూడలో ఆదివాసి దినోత్సవ వేడుకలు**

మండలంలోని గోండుగూడ గ్రామంలో శనివారం ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలను ఆదివాసీలు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా గ్రామంలోని కొమురం భీమ్



విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు జెండా ఎగురవేసి డోలు వాయిద్యాలు వాయిస్తూ నృత్యాలు చేశారు. మన ఊరు, మనభూమి, మన హక్కు అనే నినాదంతో ముందుకు వెళ్లాలని యూత్ అధ్యక్షుడు బొజ్జిరావు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు దౌలత్ రావు, సోనేరావు,దర్మ,భీము, హనుమంతు, జంగు, అశోక్, తిరుపతి, మల్కు తదితరులు పాల్గొన్నారు.



## నిర్మల్‌లో ఘనంగా ఆదివాసీ దినోత్సవం

**నిర్మల్, ఆగస్టు 9 (ప్రభాత సమాచారం)**

ఆదివాసి నాయకపోడ్ ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం అని శనివారం నిర్మల్లో ఘనంగా నిర్వహించారు, నిర్మల్ జిల్లా అధ్యక్షులు ముచ్చిండ్లవ రవికుమార్, ప్రధానకార్యదర్శి అనుగొండ సతీష్ కలిసి ఆదివాసి వీరులు కొమరంభిం, రాంజీ గౌడ్, భారత మహానాయకుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ, ఆదివాసుల హక్కుల కోసం పోరాడిన వీరులను స్మరించుకోవడం ప్రతి తరానికి గర్వకారణమని, వారి త్యాగస్ఫూర్తి సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. ఆదివాసుల ఆత్మగౌరవం, సంస్కృతి, హక్కుల పరిరక్షణ కోసం సంఘం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయక పోడ్ ఉద్యోగ సంఘ సభ్యులు కస్తూరి భీమేశ్వర్, సొండి శివశంకర్, బాపయ్య, గుండంపల్లి సాయన్న, గురుడు సునీల్, పోశెట్టి ముత్తన్న, బాలాజీ ,గంపల భూమేష్, రాజేశ్వర్, కాల శంకర్, పిరాజి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు

**మందమర్రి, ఆగస్టు 9 (ప్రభాత సమాచారం)**

కాంగ్రెస్ పార్టీ అనుబంధ యూత్ కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు యూత్ కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం యూత్ కాంగ్రెస్ నాయకులు కేకును కోసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు రాయబారపు కిరణ్ మాట్లాడుతూ 1960 ఆగస్టు 9న యూత్ కాంగ్రెస్ ఆవిర్భవించిందని నాటి నుండి నేటి వరకు యువ నాయకులు సమాజాభి వృద్ధిలో, దేశాభివృద్ధిలో, చురుకైన పాత్ర పోషిస్తున్నారన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపులో యూత్ కాంగ్రెస్ నాయకుల పాత్ర కీలకం అన్నారు. చెన్నూరు నియోజక వర్గ జనరల్ సెక్రెటరీ నేరటి వెంకటేష్ మాట్లాడుతూ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల లో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు కీలక పాత్ర పోషించారని, అంతే కాకుండా యువ నాయకుడు ఎంపీ గడ్డం వంశీ విజయంలో యూత్ కాంగ్రెస్ కీలక పాత్ర



పోషించిందని ఆయన గుర్తు చేశారు. రానున్న స్థానిక ఎన్నికలలో యూత్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపులో ముందుండి పని చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు జావీద్ ఖాన్, చిప్పకుర్తి శశిధర్, బియ్యపు రవికిరణ్, ఒజ్జ గణేష్, సురేందర్, తౌసిఫ్, సాయి, కిరణ్, మహేష్, సతీష్, చింటూ, సాజన్, తరుణ్, వేణు, రాజేష్, వెంకటేష్, యాసిన్, మణిదీప్, విజయ్, సోహెల్ పాల్గొన్నారు.

# అన్నాచెల్లెళ్ల ఆప్యాయతకు ప్రతీక రక్షాబంధన్

**నార్నూర్, ఆగస్టు 9 (ప్రభాత సమాచారం)**



సోదర సోదరీమణుల మధ్య ప్రేమ ఆప్యాయతలకు ప్రతీకగా నిలిచే రాఖీ పండుగను ఆదిలాబాద్ జిల్లా నార్నూర్, గాదిగూడ మండలంలో ఆనందోత్సవాల మధ్య వైభవంగా జరుపుకున్నారు. ప్రతీ ఇంట్లో అక్కాచెల్లెళు తమ అన్నదమ్ములకు రాఖీలు కట్టి సోదరులపై ఉన్న ప్రేమానురాగాలను, ఆప్యాయతను చాటారు. యువతులు, మహిళల సందడితో ఇండ్లలో పండగ వాతావరణం నెలకొంది. ఆదిలాబాద్ జిల్లా జడ్పీ మాజీ చైర్మన్ రాథోడ్ జనార్ధన్‌కు నార్నూర్ మండలంలోని వేంపూర్ నివాసంలో అక్కాచెల్లెళ్లు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అక్కాచెల్లెళ్లు అన్నదమ్ములకు మధ్య ఉన్న అనుబంధాన్ని చూపే వేడుక రాఖీపౌర్ణమి అన్నారు.



## ఘనంగా సామూహిక యజ్ఞోపధారణ మహోత్సవం

**కాగజ్‌నగర్, ఆగస్టు 9 (ప్రభాత సమాచారం)**

రాఖీ పౌర్ణమి పండుగను పురస్కరించుకుని శనివారం కాగజ్ నగర్ పట్టణ భవన కమిటీ ఆధ్వర్యంలో ఎల్లాగౌడ్ తోటలోని పద్మశాలి కమ్యూనిటీ హాల్ లో పద్మశాలి కులబాంధవుల సామూహిక యజ్ఞోపవీత ధారణ మహోత్సవం నిర్వహించారు. పద్మశాలి కులబాంధవులందరు పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గణపతి, మార్కండేయ, ప్రత్యేక పూజా కార్యక్రమం, అభిషేకము, గాయత్రి హోమం నిర్వహించి సామూహిక యజ్ఞోపవీత ధారణ వేడుకలు ఘణంగా జరుపుకున్నట్లు కాగజ్ నగర్ పట్టణ భవన నిర్మాహణ అధ్యక్షులు సిందం చంద్రయ్య తెలిపారు. కంపెల్లి సుదర్శన్ దంపతులు నిర్వహించిన పూజ, హోమం కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాపెల్లి సదానందం, గుల్లపెల్లి నాగేశ్వంరావు, వడ్నాల వెంకన్న,గడదాసు మల్లయ్య, దుబ్బ శంకర్, నల్ల కనకయ్య, వనమాల రాములు, సిందం శ్రీనివాస్, అల్లి గురువయ్య, వనమాల బుచ్చయ్య, వనమాల కన్నయ్య, వనమాల రాజన్న, భోగ వెంకటేశం, పద్మశాలి కులబాంధవులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆదివాసీ దినోత్సవం

**కాగజ్‌నగర్, ఆగస్టు 9 (ప్రభాత సమాచారం)**

కాగజ్‌నగర్‌లో ఘనంగా ఆదివాసి దినోత్సవాన్ని నిర్వహించారు. శనివారం కాగజ్‌నగర్ డాడానగర్ చౌరస్తాలోని భీం విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్పతో పాటు, ఆదివాసీ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఆదివాసీ తమ హక్కుల సాధనకు ఐక్యంగా పోరాటం చేయాలని మాజీ ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో యువకులకు ప్రత్యేక గుర్తింపు

## ఘనంగా యువజన కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఆదిలాబాద్, ఆగస్టు 9 (ప్రభాత సమాచారం)**

ఏ పార్టీలో లేనివిదంగా కాంగ్రెస్ లో యువతకు ప్రత్యేక గుర్తింపు ఉందని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సాయి చరణ్ గౌడ్ అన్నారు. యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం ఆదిలాబాద్‌లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ప్రధాని, స్వర్గీయ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు చేసి, నివాళులర్పించిన అనంతరం యువజన కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సాయి చరణ్ గౌడ్ మాట్లాడుతూ, దేశ యువతకు నాయకత్వం, సామాజిక సేవ, దేశాభివృద్ధికి వేదికగా 1960లో స్థాపించిన యువజన కాంగ్రెస్ ఇప్పటికీ యువత ఆశయాలను ముందుకు తీసుకెళుతోందన్నారు. యువత దేశ సేవకు ముందుండాలని పిలుపునిచ్చారు. నూతన యుగానికి యువజన కాంగ్రెస్ మార్గదర్శకం ఎంతో అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్ఫత్ ఖాన్, అసెంబ్లీ అధ్యక్షుడు నాహీద్, ఉపాధ్యక్షులు సామ రూపేష్ రెడ్డి, మండల అధ్యక్షుడు రాకేష్, నాయకులు మద్దున్ అహ్మద్, గౌతమ్ రెడ్డి, తాహిర్ ఖాన్, రవి తదితరులు పాల్గొన్నారు.

# అనుబంధాలకు ప్రతీక రక్షా బంధన్

**మందమర్రి, ఆగస్టు 9 (ప్రభాత సమాచారం)**

అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య వెలకట్టలేని బంధాలను, వదులుకోలేని అనుబంధాలను గుర్తు చేసే మధుర బంధమే రాఖీ పండగ అని, అనుబంధాలకు ప్రతీకగా జరుపుకునే రక్షా బంధన్ వేడుకలను ప్రతి ఒక్కరు ఘనంగా జరుపుకొని ఆత్మీయానురాగాలను పెంపొందించాలని సింగరేణి ఏరియా జీఎం జి దేవేందర్ కోరారు. రక్షా బంధన్ ను పురస్కరించుకొని శనివారం జీఎం కార్యాలయం మహిళా ఉద్యోగులు జీఎం ఛాంబర్లో ఆయనకు రాఖీలు కట్టి రక్షా బంధన్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడారు. అమ్మలోని మొదటి అక్షరం, నాన్నలోని రెండో అక్షరంని కలిపి దేవుడు ఇచ్చిన బంధమే అన్న అని అమ్మలోని ఆప్యాయత, నాన్నలోని బాధ్యతను తీసుకునే అన్న జీవితాంతం సుఖసంతోషాలతో జీవించాలని కోరుకుంటూ సోదరీమణి సోదరుని మణికట్టుకు కట్టే రక్ష అని అన్నారు. సోదర సోదరీ మణులు ఎంతో ఉత్సాహంగా జరుపుకునే పండగే రాఖీ అని, సోదరీ జీవితానికి సోదరుడు ఎప్పుడూ రక్షగా ఉంటాను అని మాట ఇచ్చే రక్షా బంధన్ అని అన్నారు. కుల మతాలకు అతీతంగా జరుపుకునే గొప్ప పండుగ రాఖీ పండగ అని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో



ఎస్ఓటు జీఎం విజయ ప్రసాద్, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారా యణ, కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, సివిల్ ఎస్ఇ రాము, ఏఐటీయూసీ స్ట్రక్చర్ కమిటీ మెంబర్ సివి రమణ, ఆఫీస్ పిట్ సెక్రటరీ గీతిక, కార్యాలయ మహిళ ఉద్యోగినులు పాల్గొన్నారు.



## నేటికీ విద్య, వైద్యానికి
# దూరంగా ఆదివాసీలు

**నార్నూర్, ఆగస్టు 9 (ప్రభాత సమాచారం)**

ఆదివాసీలు ఇప్పటికీ విద్య, వైద్య సేవలకు దూరంగా ఉన్నట్లు ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ తోడసం నాగోరావ్ తెలిపారు. అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవాన్ని శనివారం ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలంలో ఘనంగా నిర్వహించారు. ఆదివాసి పలెల్లో ఆదివాసి జెండాలను ఆవిష్కరించారు. ఆదివాసి హక్కులకి పోరాడిన మహనీయుల చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగోరావ్ మాట్లాడుతూ.. ఆదివాసి పల్లెలు నేటికి అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ మేస్రం రూప్ దేవ్, రామ్, రూప్ దేవ్, భీం రావ్, నాగోరావు, ఆదివాసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ



**ఉట్నూర్, ఆగస్టు 9 (ప్రభాత సమాచారం)**

ఖానాపూర్ నియోజకవర్గం, ఉట్నూర్ మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండాను ఆవిష్కరించారు. ఖానాపూర్ యూత్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో యువత ముందుండి పోరాడుతుందని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు ఆత్రం రాహుల్, ఉపాధ్యక్షుడు అరకిల్ల పరమేశ్వర్ రావ్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## బీసీ సంఘాలు అన్ని
# ఏక తాటిపైకి రావాలి

**నిర్మల్, ఆగస్టు 9 (ప్రభాత సమాచారం)**



తెలంగాణ రాష్ట్రంలోని జాతీయ, రాష్ట్ర బీసీ సంఘాలు ఏకతాటి మీదికి రావాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం కన్వీనర్ కోడూరి చంద్రయ్య అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఏర్పాటు చేస్తామని రాహుల్ గాంధీ ప్రకటించారన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం తమ శక్తి సామర్థ్యాలను ఉపయోగించి తమ వంతు ప్రయత్నం చేయడం జరిగిందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం పరంగా తెలంగాణ రాష్ట్ర ప్రతినిధులుగా ఉన్న కిషన్ రెడ్డి, బండి సంజయ్ 42 శాతం రిజర్వేషన్ బిల్లుల నుంచి ముస్లింలకు 10 శాతం తొలగిస్తే మేము బీసీ రిజర్వేషన్లను అమలు చేయడానికి శక్తిసామర్థ్యాలను ఉపయోగించి నెరవేరుస్తామని అంటున్నారన్నారు. ఈ నిర్ణయంపై బీసీ సంఘాలు పరిశీలించి, వెంటనే స్పందించి ,రిజర్వేషన్ల సాధన కొరకు కార్యచరణ రూపొందించాలని కోరారు.

## అన్నాచెల్లెళ్ల ఆప్యాయతలకు
# ప్రతీక రక్షాబంధన్



**బెల్లంపల్లి, ఆగస్టు 9 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి పట్టణంలోని లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రాఖీ పండుగ సందర్భంగా కాసిపేట గురుకులంలో విద్యార్థుల మధ్య రాఖీ పౌర్ణమి వేడుకలను ఘనంగా శనివారం 550 మంది విద్యార్థులు మరియు ఉపాధ్యాయులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. 'నాకు నువ్వు రక్షా-నేను నీకు రక్షా మనం ఇద్దరం దేశానికి రక్షా' అంటూ ఉత్సాహంగా రాఖీ కట్టడం జరిగింది. అక్క,చెల్లెలు మరియు కుటుంబసభ్యులకు దూరంగా ఉంటూ గురుకుల పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు న్యూనతా భావన లేకుండా, రాఖీ కట్టి ఆనందించారు. ప్రతి విద్యార్థికి ఒక మునగ విత్తనం బహుమతిగా నీస్తూ,పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను వివరించారు. రాఖీ పండుగ యొక్క ప్రత్యేకతను విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్ సెక్రటరీ ఆదర్శ వర్ధన్ రాజు గ్గగ్గ,లయన్ జాయింట్ సెక్రటరీ కుక్కల నర్సయ్య, లయన్ పాస్ట్ ప్రెసిడెంట్ ఎర్ర సువర్ణ, లయన్ మెంబర్ దేవులపల్లి రాధాశివ ప్రసాద్,కళాశాల ప్రిన్సిపాల్ సంతోష్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నరసింహ స్వామి ఆలయంలో
# వైభవంగా గిరిప్రదక్షణ

**లక్షెట్టిపేట, ఆగస్టు 9 (ప్రభాత సమాచారం)**

రాఖీ పర్వదినాన్ని పురష్కరించుకుని లక్షెట్టిపేట పట్టణంలోని శ్రీలక్ష్మి వెంకటేశ్వర నరసింహ స్వామి ఆలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పౌర్ణమి పురష్కరించు కుని ఆలయం గుట్ట చుట్టూ భుక్తులు, కమిటీ సభ్యులు వేదపండితుల స మక్షంలో గిరి ప్రదక్షణలు చేసారు. గిరి ప్రదక్షణల అనంతరం ఆలయ పు రోహితులు కొత్తపల్లి బరద్వాజ్ శర్మ, రాజేంద్ర శర్మల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ భక్త బృదంతో పాటు సత్యసాయి సేవా సమితి సభ్యులు భజనా కార్యక్రమాలు చేపట్టారు. ఆలయ కమిటి ఆద్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలయానికి వచ్చిన భ క్తులకు ఆలయ కమిటీ సభ్యులు అన్ని సదుపాయాలు కల్పించారు. ఈకా ర్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు మహిళలు పాల్గొన్నారు.





## తిరిగి దాడి చేయడానికి
# ఏమాత్రం ఆలోచించం
### సోయం బాపూరావు వార్నింగ్

**ఆసిఫాబాద్, ఆగస్టు 9 (ప్రభాత సమాచారం)**

ఆదివాసీ గిరిజనులపై దాడి చేయడం హేయమైన చర్యగా మాజీ ఎంపీ, రాజ్ గోండు సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు సోయం బాబురావు అభివర్ణించారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవంలో పాల్గొని మాట్లాడారు. మంచిర్యాల జిల్లా జన్నారంలో ఆదివాసీలపై ఫారెస్ట్ అధికారులు దాడి చేసి.. వారిపై అక్రమ కేసులు పెట్టారని మండిపడ్డారు. ఆదివాసీ గిరిజనులపై ఫారెస్ట్ అధికారుల దాడులు ఆపాలని డిమాండ్ చేశారు. లేకపోతే మేము తిరిగి దాడులు చేస్తామని హెచ్చరించారు. ఇలాంటి వాటికి పోలీసులు సహకరించొద్దని కోరారు. ఆదివాసీలు ఐక్యంగా ఉండి.. జీవో నెంబర్ 49 రద్దు కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఆదివాసీ బిడ్డ తమకున్న హక్కులు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఇందుకోసం భారత రాజ్యాంగాన్ని చదవాలని పిలుపునిచ్చారు. ఆదివాసీల వైపు కన్నెత్తి చూస్తే మా తడాఖా ఏంటో చూపిస్తామని ఫైర్ అయ్యారు.

## ఆసిఫాబాద్ ఎమ్మెల్యే
# కోవ లక్ష్మి క్షమాపణ చెప్పాలి

**జన్నారం, ఆగస్టు 9 (ప్రభాత సమాచారం)**

ఆసిఫాబాద్ కొమురంభీం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోవ లక్ష్మీ ఆసిఫాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అజ్మీర శ్యాం నాయక్ పై చేసిన దాడిని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జన్నారం మండల శాఖ ఆధ్వర్యంలో ఖండిస్తున్నామని ఆ సంఘం జన్నారం అధ్యక్షులు అజ్మీరా బీమ్లాల్ నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో పత్రికా విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి వెంటనే క్షమాపణ కోరాలన్నారు. బంజారా సమాజంతోనే ఎమ్మెల్యేగా గెలిచి నేడు లంబాడి బిడ్డ పై బహిరంగ సభలో దాడి చేయడం సరి కాదన్నారు. సేవాలాల్ జయంతి రోజు కూడా ఎమ్మెల్యే కోవ లక్ష్మి మైక్ వదిలేసి బంజారా, లంబాడి సమాజానికి అవమాన పరిచారు. అయినప్పటికీ లంబాడా సమాజం ఓపిక తోనే ఉన్నారని గుర్తు చేశారు. ఒక ఎమ్మెల్యే హోదాలో ఉండి ఇలా ప్రవర్తించడం సరికాదన్నారు. బంజారా, లంబాడి నాయకులు అంటే మీకు అంత చిన్న చూపా.. ఎమ్మెల్యే అంటే స్థానిక ప్రజలు అందరినీ దృష్టిలో పెట్టుకొని తమ పాలన ఉండాలి కానీ ఇలా చేయడం తగదన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో
# సౌర పలకలు ఏర్పాటు చేయాలి




**నిర్మల్, ఆగస్టు 9 (ప్రభాత సమాచారం)**

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సౌర ఫలకాలు ఏర్పాటు చేయనున్నట్టు ఉపముఖ్యమంత్రి, ఫైనాన్స్, ప్లానింగ్, ఎనర్జీ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన, సౌర విద్యుత్ వినియోగాన్ని పెంపొందించేందుకు చర్యలు చేపడతామని చెప్పారు. జిల్లాల వారీగా ప్రభుత్వ భవనాల వివరాలు, నెలవారీ విద్యుత్ వినియోగం, బిల్లులను వారంలోగా సమర్పించాలని సూచించారు. గ్రామపంచాయతీ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, ఇతర శాఖ భవనాలపై కూడా సౌర ఫలకాలు అమర్చనున్నట్టు ఉపముఖ్య మంత్రి వెల్లడించారు. జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డిపిఓ శ్రీనివాస్, టీజీ రెడ్ కో ఎండి ఎల్. శ్రీనివాస్, ఏపిడి నాగవర్ధన్, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రభాకర్ పాల్గొన్నారు.



# నిర్మల్‌లో ఆదివాసీ మ్యూజియం ఏర్పాటు చేయాలి

**నిర్మల్‌లో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం**

**నిర్మల్, ఆగస్టు 9 (ప్రభాత సమాచారం)**

ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్మల్ పట్టణంలో ఆదివాసీ జేఏసీ ఆధ్వర్యంలో గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రపంచ ఆదివాసీల హక్కులను కాపాడాలని, వారి సంస్కృతి, సంప్రదాయాలకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమం నిర్వహించారు. టీఎన్జీవో భవనం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ అంబేద్కర్ విగ్రహం మీదుగా కొమురం భీమ్, రాంజీ గోండు విగ్రహాల వరకు సాగింది. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు విగ్రహాలకు పాలాభిషేకం చేసి జెండాలను ఆవిష్కరించారు. అనంతరం టీఎన్జీవో భవనంలో జరిగిన సభలో నాయకులు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్ మంద మల్లేష్, తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట గారి భూమయ్య మాట్లాడుతూ, ఆదివాసీల సంక్షేమం కోసం ప్రభుత్వం పలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో ఆదివాసీ మ్యూజియం ఏర్పాటు చేయాలని, ఆదివాసీ విద్యార్థుల కోసం ప్రత్యేక కోచింగ్ సెంటర్ ను ప్రారంభించాలని కోరారు. నిర్మల్ జిల్లాలో 80 వేలకు పైగా ఆదివాసులు ఉన్నారని, ప్రత్యేక ఐటీడీఏ ఏర్పాటు చేయాలన్నారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఇచ్చిన పోడు భూముల పట్టాలపై సాగు చేసుకునే విధంగా ఆదివాసీలకు పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, మారుమూల గూడేలకు రోడ్డు, విద్యుత్ సౌకర్యాలు కల్పించాలని, ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు శంభు, నైత భీమ్రావు, తోడుసం గోవర్ధన్, సుంచు శ్రీనివాస్, సాకి లక్ష్మణ్, సూరపు సాయన్న, నాయక పోడు సంఘం అధ్యక్షులు పోత్తిండ్లశంకర్, మాజీ అధ్యక్షులు మొసలి చిన్నయ్య ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రవి, కార్యదర్శి సతీష్, ఎల్లయ్య, శ్రీనివాస్, భీమేష్, రాజేశ్వర్, సూర్య భాను. ఉద్యోగ సంఘ నాయకులు కస్తూరి భీమేష్, సొండి శివ శంకర్, పుష్పూర్ నరసయ్య, రాజుల నారాయణ, ఇతర ఆదివాసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.







# ఘనంగా రాఖీ వేడుకలు

**ఆసిఫాబాద్, ఆగస్టు 9 (ప్రభాత సమాచారం)**

అన్నాచెల్లెల అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పండుగను శనివారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకున్నారు. ప్రతి కుటుంబంలో అక్కాచెల్లెళ్లు సోదరులకు రాఖీలు కట్టి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఇతర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రానికి వచ్చే వారు ఇతర ప్రాంతాలకు వెళ్లే వారితో జిల్లా కేంద్రంలో సందడి నెలకొంది ఎమ్మెల్యే కోవ లక్ష్మి నివాసంలో రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలువురు నాయకులకు ఎమ్మెల్యే రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సరస్వతీ, అలీబీన్ అహ్మద్, అన్సర్, సాజీద్, ఖాసీం, జునేద్, బలరాం, నిస్సార్, రవి, అశోక్, నారాయణ తదితరులు పాల్గొన్నారు. కాగా పండగ పూట ప్రయాణికులతో జిల్లా కేంద్రం కిక్కిరిసిపోయింది. అద్దె బస్సు డ్రైవర్లు తమ సమస్యలు పరిష్కరిం చాలంటూ రెండు గంటల పాటు నిరసన తెలపడంతో మరింత రద్దీ పెరిగింది. డిపో మేనేజర్ రాజశేఖర్ కల్పించకుని పండగపట నిరసన సరన విధానం కాదని సమస్య పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో విధుల్లోకి వెళ్లారు. హైదరాబాద్‌కు ఒక సూపర్ లగ్జరీతో పాటు మూడు ఎక్స్‌ప్రెస్‌లు నడుపుతున్నట్లు తెలిపారు. కాగజ్‌నగర్ పట్టణంలోని ఆశోక్ కాలనీకి చెందిన వ్యాపారి, ముస్లిం అయిన రాజీక్‌కు హిందూ సోదరీ రాఖీలు కట్టి మతసామరస్యాన్ని చాటారు.



# ఆదివాసీ సంస్కృతీ సంప్రదాయాలు గొప్పవి



**ఆదివాసీ దినోత్సవంలో కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి**

**ఆసిఫాబాద్, ఆగస్టు 9 (ప్రభాత సమాచారం)**

ఆదివాసీల అభివృద్ధి కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా కేంద్రం లోని గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా ఎస్పీ కాంతిలాల్ సుభాష్ పాటిల్, జిల్లా గిరిజన అభివృద్ధి రమాదేవిలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆదివాసీల అభివృద్ధి సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం చర్యలు చేపడుతుందని తెలిపారు. ఆదివాసీ, గిరిజనులు సంస్కృతి సంప్రదాయాలు ప్రపంచ ప్రసిద్ధి చెందాయని, వాటిని కాపాడుకుంటూ భావితరాలకు అందించాలని పిలుపునిచ్చారు. జల్ జంగల్ జమీన్ కోసం పోరాటం చేసిన కుమరం భీం స్ఫూర్తిగా ఆదివాసీలు ముందుకు సాగాలని చెప్పారు. అకాంక్షిత బ్లాక్ కింద ఎంపికైన తిర్యాణి మండలం రెండు సార్లు జాతీయ స్థాయి అవార్డు పొందిందని గుర్తు చేశారు. సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో జాతీయ స్థాయిలో అవార్డు పొందడం అధికారుల సమన్వయంతో సాధ్యపడిందన్నారు. జీవో 49 రద్దు చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఆదివాసీల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. ఆదివాసీల అభివృద్ధికి అనేక పథకాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆదివాసీ గిరిజన ప్రాంతాల్లో రక్తహీనత నివారణ కోసం పౌష్టికాహారం ప్రభుత్వం అందిస్తుదన్నారు. విద్యాభివృద్ధిలో భాగంగా అదనపు తరగతి గదులు నిర్మించి గుణాత్మక విద్యను అందించేదుకు చర్యలు తీసుకుంటు న్నామని చెప్పారు. జిల్లాకు నూతన వసతి గృహాలు మంజూరు అయినట్లు తెలిపారు. ఎస్పీ కాంతిలాల్ పాటిల్ మాట్లాడుతూ ఆదివాసీలకు పోలీసు శాఖ ఎల్లప్పుడు అండగా ఉంటుందని చెప్పారు. ఆదివాసీల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంతకు ముందు జిల్లా కేంద్రంలోని ప్రధాన వీధుల మీదుగా ర్యాలీ నిర్వహించారు. కుమరం భీం, అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గుస్సాడీనృత్యాలతో, డప్పు చప్పుళ్ల మధ్య ఆదివాసీ భవన్‌కు ర్యాలీగా చేరుకున్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి సీతారాం, అటవీ డివిజన్ అధికారి దేవిదాస్, గోండ్వానా మహాసభ నాయకులు అర్జు, జీసీడీవో శకుంతల, గిరిజన క్రీడల అధికారి మీనారెడ్డి, మాజీ ఎంపీ బాపురావు, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, ఏసీఎంవో ఉద్దవ్ పాల్గొన్నారు.

# ప్రయాణికులతో కిక్కిరిసిన నిర్మల్ బస్టాండ్

**నిర్మల్, ఆగస్టు 9 (ప్రభాత సమాచారం)**

రక్షాబంధన్‌తో పాటు గురుకులాల్లో ఉన్న విద్యార్థులకు కలుసుకునేందుకు రెండో శనివారం కలిసి రావడంతో టీజీ ఆర్టీసీకి ప్రయాణికులు పోటెత్తారు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6:00 వరకు నిర్మల్ బస్టాండ్ ప్రయాణికులతో రద్దీగా మారింది. సోదరులకు సోదరిమణులు రాఖీలు కట్టేందుకు సొంత ఊర్లకు వెళ్లడంతో ఏ బస్సు చూసిన జనంతో నిండిపోయి ఎక్కడానికి వీల్లేకుండా పోయింది. రెండవ శనివారం కూడా కావడంతో గురుకులంలో ఉన్న పిల్లలకు రాఖీలు కట్టేందుకు ఆడపిల్లలతో తల్లి వెళ్ళడంతో రద్దీ మరింత పెరిగింది. నిర్మల్ డిపో అధికారులు రద్దీని దృష్టిలో పెట్టుకొని రద్దీ ఉన్న ప్రదేశాలకు అప్పటికప్పుడు తాత్కాలిక బస్సులను ఏర్పాటు చేశారు. నిర్మల్ డిఎం పండరీ స్టేషన్ మేనేజర్ ఏఆర్‌రెడ్డి సిబ్బందిని ఏర్పాటు చేసుకుని బస్సులు నడపడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.



# భారీ కొండచిలువ కలకలం

**ఆసిఫాబాద్, ఆగస్టు 9 (ప్రభాత సమాచారం)**

కొమురంభీం జిల్లా దస్నాపూర్ కాలనీలో శనివారం భారీ కొండచిలువ ప్రత్యక్షమైంది. దీంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందిన వెంటనే అటవీ శాఖ సిబ్బంది అక్కడికి చేరుకుని, గంటపాటు శ్రమించి కొండచిలువను సంచిలో బంధించి సురక్షితంగా అడవిలో వదిలిపెట్టారు. వేగవంతమైన, సమర్థవంతమైన చర్యకు స్థానికులు అటవీ శాఖ అధికారులను అభినందించారు.





# ఆదివాసీల సంస్కృతిని భావితరాలకు అందించాలి

- సంస్కృతిని కాపాడుకోవాలి
- ఆదివాసీ పోరాట యోధులను స్మరించుకోవాలి
- ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు గొప్పవి
- ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి

**ఆసిఫాబాద్, ఆగస్టు 9 (ప్రభాత సమాచారం)**
ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించాలని ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్స వాన్ని పురస్కరించుకుని శనివారం పట్టణంలోని నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకు ముందు పట్టణంలో ప్రధాన వీధుల గుండా గిరిజన సంప్రదాయ రీతిలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు కోట్నాక విజయ్ కుమార్, పోచయ్య, కోవ విజయ్‌కుమార్, అరిగెల నాగేశ్వర్రావు, సరస్వతీ తదితరులు పాల్గొన్నారు.

**కెరమెరి :** భీం ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేద్దామని టీపీసీసీ మహిళా ఉపాధ్యక్షురాలు సుగుణక్క అన్నారు. జోడేఘాట్‌లో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు భీం విగ్రహానికి, సమాధికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ ఎంపీ సోయం బాబురావుతో కలసి మాట్లాడారు. కార్యక్రమంలో సోనేరావు, అమరాజ్, సెల్విన్, అబ్దుల్‌కలాం, ఇంద్ర, యశోద, విజయ, సుజాయిత్‌ఖాన్, లింగు, సునీల్, సంతోష్, గోవింద్, ఉపాధ్యాయులు మోతిరాం, జ్ఞానేశ్వర్, వెంకటేశ్వర్‌రవు, కొద్దు, లింగు, గణపతి, తదితరులు పాల్గొన్నారు.

**జైనూర్ :** జిల్లా వ్యాప్తంగా ఆయా మండలాల్లో ఆదివాసీ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. జైనూర్‌లో మార్కెట్ కమిటీ చైర్మ న్ కుడిమెత విశ్వనాథ్‌రావ్, మండల సహకార చైర్మన్ కొడప హన్నుపటేల్‌లు కుమరంభీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు ఆర్పించారు. మండల కేంద్రంతో పాటు మారుమూల గ్రామాల్లో ఆదివాసీలు జెండా ఎగుర వేశారు. కార్యక్రమంలో ఆత్రం భగ్వంత్‌రావ్, అనక రాంజీ, మాజీ సర్పంచ్ కనక ప్రతిభ, కనక వెంకటేష్, సార్మేడిలు ఆనంద్‌రావ్, జుగునాక దేవరావ్, పెందుర్ రాంచందర్, కొడప ఆనంద్‌రావ్, ఆడ రాము, తోడ్సం భీంబాయి, జుగునాక సావిత్రిబాయి తదితరులు పాల్గొన్నారు.

**సిర్పూర్(యు) :** లింగాపూర్, సిర్పూర్ (యు) మండలాల పరిధిలోని ఆయా గ్రామాల్లో శనివారం ఆదివాసీలు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం మండల కేంద్రాలకు తరలివచ్చారు. మండల కేంద్రాల్లో ఆటపాటలతో, విద్యార్థుల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథ్, జౌనూర్ ఈఐ రమేశ్ మాట్లా డుతూ ఆదివాసీ హక్కులకోసం నాయకులు నిరంతరం పాటుపడాలని కోరారు, కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల జేఏసీ చైర్మన్ కనక యాదవ్‌రావు, జైనూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆత్రం భగవంత్‌రావు, ఎస్పై గంగన్న, నాయకులు భీంరావు, బాదిపటేల్, గంపుపటేల్ తదితరులు పాల్గొన్నారు.

**తిర్యాణి :** మండలంలో ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో కుమరం భీం చౌక్‌లోని భీం విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో ఆసిఫాబాద్‌లో నిర్వహించే ర్యాలీ, మహాసభకు తరలి వెళ్లారు. కార్యక్రమంలో నాయకులు మోతిరాం, గుణవంతరావు, నర్సింగ్‌రావు, అర్జు, తాను, పాల్గొన్నారు.

**కెరమెరి :** మండలంలోని జోడేఘాట్‌లో భీం విగ్రహానికి, భీం సమాధి వద్ద ఆదివాసీ నాయకులు పూల మలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం హట్టిబేస్ క్యాంపు నుంచి ఆదివాసీ సంప్రదాయ వాయిద్యాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. బాబురావు, రాయి సెంటర్, రాజ్‌గోండ్ సేవాసమితి, తుడుందెబ్బ నాయకులు పాల్గొన్నారు.

**పెంచికలపేట :** మంలంలోని ఆయా గ్రామాల్లో డప్పు చప్పుళ్లు, నృత్యాలు చేస్తూ ఆదివాసీల వేషధారణల్లో ర్యాలీ నిర్వహించారు. గ్రామాల్లో ఆదివాసీ జెండాను ఆవిష్కరించారు.

**సిర్పూర్(టి) :** మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠ శాల ఆవరణలో ఉన్న కుమరం భీం విగ్రహానికి ఆదివాసీ నాయకులు గోపాల్ ఆధ్వ ర్యంలో పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఆదివాసీలు అన్ని రంగాల్లో ముందుండాలని సూచించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఆదివాసీ, నాయకులు పాల్గొన్నారు.

**కౌటాల :** మండల కేంద్రంలో ఆదివాసీ నాయకులు కుమరం భీం విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రధాన రహదారి గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు బాపు, రాజు, ప్రభాకర్, తిరుపతి, గోపాల్, బాపురావు, ప్రసాద్, సత్తయ్య, సుగుణాకర్, అశోక్, రవి, పి.అశోక్ పాల్గొన్నారు.

**చింతలమానేపల్లి :** మండలంలో ఆదివాసీలు ఆయా గ్రామాల్లో ర్యాలీ న్విహించారు. డప్పు చప్పుళ్లు, నృత్యాలు చేస్తూ ఆదివాసీల వేషధారణల్లో ర్యాలీ నిర్వహించడం ఆకట్టుకుంది. గ్రామాల్లో ఆదివాసీ జెండాను ఆవిష్కరించారు.

**బెజ్జూరు :** మండల కేంద్రంలో ఆదివాసీ సంఘాల నాయకులు, గిరిజనులు ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించి బస్టాండు ఏరియాలోని కుమరం భీం విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.







# క్విట్ ఇండియా దినోత్సవం పురస్కరించుకొని జెండా ఆవిష్కరణ

**మంచిర్యాల, ఆగస్టు 9 (ప్రభాత సమాచారం)**
జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు నివాస ప్రాంగణంలో శనివారం క్విట్ ఇండియా దినోత్సవం సందర్భంగా ఉద్యమ జెండాను పట్టణ అధ్యక్షులు తూముల నరేష్ ఆవిష్కరించారు. ఈ సందర్బంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి తిరుపతితో కలిసి ఆయన మాట్లాడారు. 1942, ఆగస్టు 8న బొంబాయిలో క్విట్ ఇండియా ఉద్యమాన్ని బ్రిటిష్ పాలకులను ఈ దేశం నుంచి తరిమి కొట్టాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ప్రారంభించారన్నారు . క్విట్ ఇండియా ఉద్యమానికి మహాత్మా గాంధీ, సర్దార్ వల్లభాయ్ పటేల్, మౌలానా ఆజాద్, జవహర్లాల్ నెహ్రూలు నాయకత్వం వహించారన్నారు. స్వతంత్ర పోరాటంలో ఆఖరి ఉద్యమం క్విట్ ఇండియా ఉద్యమమని, దాంతోనే మన దేశానికి స్వతంత్రం వచ్చిందన్నారు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో భారత దేశం కూడా బ్రిటన్ కి సహాయం చేస్తుందని బ్రిటిష్ ప్రభుత్వం చేసిన ప్రకటనను వ్యతిరేకిస్తూ మహాత్మా గాంధీ క్విట్ ఇండియా ఉద్యమాన్ని ప్రారంభించారన్నారు. నాడు బ్రిటిష్ పాలన ఏ విదంగా కొనసాగిందో అదే దిశగా నేడు భారత దేశంలో బీజేపీ పాలన కొనసాగిస్తుందన్నారు. దేశంలోని వనరులను బ్రిటిష్ వారు దోచుకొని వెళ్ళిపోతే, రాజ్యాంగ హక్కులను బీజేపీ ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. స్వాతంత్ర్య ఉద్యమానికి బీజేపీకి ఎలాంటి సంబంధం లేదన్నారు. బీజేపీ మత విద్వేషాలు సృష్టించి దేశంలో అశాంతిని నేలకొల్పి తద్వారా మరోసారి అధికారంలోకి రావాలని మోడీ ఆలోచిస్తున్నారు. 2029 ఎన్నికల్లో బీజేపీకి ఓటమి తప్పదన్నారు. ఓట్ చోరి నినాదంతో రాహుల్ గాంధీ ఉద్యమాన్ని చేయాలన్నారు. రాహుల్ గాంధీకి కాంగ్రెస్ శ్రేణులు అండగా ఉన్నామన్నారు. ఈ దేశానికి



రాహుల్ గాంధీ నాయకత్వం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ మున్సిపల్ మాజీ ఛైర్మెన్ సురిమిళ్ళ వేణు, మంచిర్యాల మాజీ వైస్ ఛైర్మెన్ సల్ల మహేష్, లక్షెట్టిపేట టౌన్ అధ్యక్షులు ఆరిఫ్, నాయకులు రామగిరి బాణేష్, పుస్కూరి శ్రీనివాస్ రావు, ఖలీద్, ఒడ్డె రాజమౌళి, మోటపలుకుల గురువయ్య, సంజయ్ రావు, కిషన్, మల్లయ్య, నరిగె నరేష్, వెంకటేష్, తాజుద్దీన్, సాయి, రమేష్ నాయక్, జక్కుల కుమార్, రాజన్న, మల్లేష్, సత్యనారాయణ, కిష్టయ్య, తిరుపతి, శంకర్ రావు, మంచిర్యాల నియోజకవర్గ మాజీ ప్రజా ప్రతినిదులు, యువజన, బీసీ, ఎస్సి, మైనార్టీ, ఎన్ఎస్‌యూఐ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెస్రం వంశీయుల నోవోంగ్ పూజలు

**ఇంద్రవెల్లి, ఆగస్టు 9 (ప్రభాత సమాచారం)**
మండలంలోని కేస్లాపూర్ నాగోబా మురాడి వద్ద మెస్రం వంశీయులు శనివారం నోవోంగ్ పూజలను ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నలు మూలల నుండి తరలి వచ్చిన మెస్రం వంశం పెద్దలు. ఈ ఖరీఫ్ సీజన్‌లో సాగుచేసిన చిరుధాన్యాలతో నైవేద్యం తయారుచేసి నాగోబాకు సమర్పించారు. అనంతరం తమ తమ గ్రామాలకు వెళ్లి తమ ఇండ్లలో నోవోంగ్ పూజలు చేయనున్నట్లు తెలిపారు. నోవోంగ్ పూజలు చేస్తేనే ఖరీఫ్ సీజన్ సాగు చేసి చేతికొచ్చిన చిరుధాన్యాలను తెలపడంతో పాటు తినడం జరుగుతుందని మెస్రం వంశీ పెద్దలు తెలిపారు. నాగోబా ఆలయ పీఠాధిపతి మెస్రం వెంకట్రావు మెస్రం వంశీ పెద్దలు, కోసేరావ్, హను మంతరావు, దేవరావు, లింబారావ్, నగ్నత్, ఆనంద్ రావ్, తుకారాం పాల్గొన్నారు.

## వినూత్నంగా రక్షా బంధన్

**తాండూర్, ఆగస్టు 9 (ప్రభాత సమాచారం)**
తాండూర్ మండలంలోని ఐబీలో శనివారం రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని ప్రకృతి ప్రేమికులు వినూత్న రీతిలో రక్షాబంధన్ జరుపుకొన్నారు. పర్యావరణ పరిరక్షణకు వృక్షాలే కీలకమంటూ ర(వృక్షబంధన్ పేరుతో వేడుకలు చేశారు. వాసవి క్లబ్, వాసవి వనిత సిందూర్ క్లబ్ సభ్యులు ప్రాణ వాయువునిచ్చే చెట్లకు బొట్టు పెట్టి రాఖీలు కట్టారు. 'మనం చెట్లకు రక్షణ–చెట్లు మనకు రక్షణ' అంటూ ఆకులు పూలతో తయారు చేసిన రాఖీలను చెట్లకు కట్టి రక్షాబంధన్ జరుపుకున్నారు.



# ఘనంగా ఆదివాసీ దినోత్సవ వేడుకలు

## ఆదివాసీ సంప్రదాయ నృత్యం చేసి ఆకట్టుకున్న కలెక్టర్, ఎస్పీ





ఆదిలాబాద్, ఆగస్టు 9 (ప్రభాత సమాచారం)
ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం వేడుక సంబరాలు అంబరాన్ని అంటాయి. ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగానే ఆదిలాబాద్ లోని బస్టాండ్ ఎదుట నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్ పాల్గొన్నారు. ముందుగా కొమరం భీమ్, రాంజీ గోండు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆదివాసులతో కలిసి కలెక్టర్, ఎస్పీలు ఆదివాసీల సంప్రదాయ నృత్యం చేస్తు అందరినీ ఆకట్టుకున్నారు. కలెక్టర్ ఎస్పీ మాట్లాడుతూ.. ఆదివాసులు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. ఆదివాసీల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

బజార్‌హత్నూర్, ఆగస్టు 9 (ప్రభాత సమాచారం)
ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని శనివారం మండలంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని జాతర్ల గ్రామంలో ఆదివాసి దినోత్సవం పురస్కరించుకొని కొమరం భీం చిత్రపటానికి పూలమాలలు వేసి ఆదివాసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఈశ్వర్ మాట్లాడుతూ ఆదివాసుల జీవనశైలి విభిన్నంగా ఉంటుందని ఆదివాసులు ప్రకృతితో కలిసి జీవనం సాగిస్తారని కొనియాడారు. ఆదివాసుల సంస్కృతి సాంప్రదాయాలు భావితరాలకు అందించే దిశగా యువత కదిలి రావాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా ఆదివాసి యువత ప్రభుత్వ రంగాలలో విద్య ఉద్యోగాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## వర్షాలకు కూలిన బ్రిడ్జి..
## ఎమ్మెల్యే ఆదేశాలతో పనులు షురూ



ఆసిఫాబాద్, ఆగస్టు 9 (ప్రభాత సమాచారం)
ఆసిఫాబాద్ మండలం మాలన్ గొంది గ్రామంలో భారీ వర్షాలకు కుంగిపోయిన బ్రిడ్జి వల్ల స్థానికుల రాకపోకలకు, రైతులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి సంఘటనా స్థలాన్ని సందర్శించి, అధికారులను వెంటనే బ్రిడ్జి పనులు ప్రారంభించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే చర్యలకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# పాలకులు మారిన ఆదివాసీల బతుకుల్లో మార్పు లేదు

## ఎమ్మెల్యే పాయల్ శంకర్



ఆదిలాబాద్, ఆగస్టు 9 (ప్రభాత సమాచారం)
స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు గడుస్తున్నప్పటికీ ఆదివాసి సమస్యలు అలాగే ఉన్నాయని అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. మానవ జాతికి మూల కారణం ఆదివాసులేనని అన్నారు. శనివారం ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఆదివాసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఆదిలాబాద్ లోని రెవెన్యూ గార్డెన్ లో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆదివాసి సమాజానికి ప్రపంచ ఆదివాసి దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పాలకులు ఎందరు మారినా ఆదివాసీల బతుకుల్లో మాత్రం మార్పు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆదివాసీల అభివృద్ధి కోసం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకురాలు సుహాసిని రెడ్డి, తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్ తో పాటు పలువురు ఆదివాసీ సంఘాల నేతలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## సౌరవిద్యుత్ ఉత్పాదకతకు కసరత్తు

### వీసీలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

ఆసిఫాబాద్, ఆగస్టు 9 (ప్రభాత సమాచారం)
రాష్ట్రంలో సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి (ఎనర్జీ) నవీన్ మిట్టల్, రెడ్ కో సి.ఎం.డి., ఎస్.పి.డి.సి.ఎల్. సీఎండీ సింగరేణి కాలరీస్ సిఎండిల తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సోలార్ సిస్టం ఇన్స్టాలేషన్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఇందు కొరకు రాష్ట్రంలోని ప్రభుత్వ భవనాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు, ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములు, ఆర్ఓఎఫ్ఆర్ భూముల వివరాల తో నిర్దేశిత నమూనా ప్రకారం నివేదిక రూపొందించి వారం రోజులలోగా సమర్పించాలని తెలిపారు. జిల్లాల లో గల ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల భవనాల రూఫ్ టాప్ పై సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ వహించి అన్ని జిల్లాల కలెక్టర్లు వారంలోగా సంబంధిత వివరాలను ఎనర్జీ డిపార్ట్మెంట్ కు పంపించాలని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాలలోని 6 లక్షల 17వేల ఎకరాలలో సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ఈ క్రమంలో 3 సంవత్సరాల లోపు ప్రక్రియ పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే, భూముల్లో రైతులకు ఉచిత సోలార్ పంపుసెట్లు అందించే 'ఇందిరా సౌర గిరిజన వికాసం' పథకాన్ని త్వరితగతిన అమలు చేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ డేవిడ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ స్థలాల వివరాలను నిర్దేశిత నమూనాలో అందించేందుకు అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకుంటామన్నారు.

# ప్రజల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

మందమర్రి, ఆగస్టు 9 (ప్రభాత సమాచారం)
రాష్ట్రంలో ప్రజల సంక్షేమం ప్రగతే లక్ష్యంగా తమ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని యువజన విభాగం నాయకులు రాయబారపుకిరణ్, జావీద్‌ఖాన్, శంకర్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదని పేర్కొన్నారు. 18నెలల్లో తమమంత్రి డాక్టర్ జి. వివేక్ స్వామి విద్యా, వైద్యానికి వందల కోట్లు తీసుకొచ్చి అభివృద్ధిలో ముందు నిలిపారని పేర్కొన్నారు. ఇప్పటికే అభివృద్ధిని చూసి తట్టుకోలేని వారు లేనిపోని వి మర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధిలో నెంబర్ వన్‌గా నిలుపడంతో సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గత పాలకుల విధానాల మూలంగా రాష్ట్రంలో ఖజాన లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలకు డోకా లేకుండ కల్పిస్తున్న ఘనత తమదే అని తెలిపారు. రానున్న స్థానిక ఎన్నికల్లో మళ్లీ మెజార్టీ స్థానాలను తమ పార్టీ విజయం సాధిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు గణేష్, సురేందర్, సాయికిరణ్,



సతీష్, చింటు, సైగన్, తరుణ్, వేణు, రాజేశ్, మ జిదీప్, సోమెల్, బన్ని పాల్గొన్నారు.

**ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు...**
పట్టణంలోని మంత్రిక్యాంప్ కార్యాలయం వద్ద యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలను యూత్ కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. నాయకులు కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. స్థానిక సంస్థల్లోఎన్నికల్లో పార్టీ కోసం పని చేయాలని సూచించారు. యూత్ కాంగ్రెస్ నాయకులు కిరణ్, జావీద్‌ఖాన్, శశిధర్, రవికిరణ్, తదితరులు పాల్గొన్నారు.



## ఆకట్టుకుంటున్న స్వదేశీ హస్త శిల్ప మేళా

**ఆదిలాబాద్, ఆగస్టు 9 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ పట్టణంలోని టీఎన్జీవోస్ లో నిర్వహిస్తున్న స్వదేశీ హస్త శిల్ప మేళా సందర్శకులను విశేషంగా ఆకర్షిస్తోంది. తెలంగాణ, మహారాష్ట్ర, ఒడిశా, గుజరాత్, రాజస్థాన్, కాశ్మీర్ వివిధ రాష్ట్రాలకు చెందిన ఉత్పత్తులు విక్రయిస్తున్నారు. ఆంటిక్ జ్యువెల్లరీ, హస్త కళల ఉత్పత్తులు, పిల్లల ఆట వస్తువులు, డ్రెస్ మెటీరియల్స్ ఆకట్టుకుంటున్నాయి. లేడీస్ ఫ్యాన్సీ ఐటెమ్స్, పచ్చళ్లు, స్వీట్లు, ఆయుర్వేద మందులు, డ్రైఫ్రూట్స్ ప్రత్యేక ధరలతో అందుబాటులో ఉన్నాయి. కాగా ఈ మేళా నెల రోజుల పాటుఉంటుందని నిర్వాహకులు ఉన్ని కృష్ణన్ తెలిపారు

## ఆటో బోల్తా.. నలుగురికి గాయాలు



**ఆదిలాబాద్, ఆగస్టు 9 (ప్రభాత సమాచారం)**
మావల మండల కేంద్రం సమీపంలోని హరితవనం ముందున్న జాతీయ రహదారిపై శనివారం సాయంత్రం ఆటో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న దేవ్‌రావు(25), మారుతి(56), మంగావతి(35), నాగోబాయి(47) గాయాలపాలయ్యారు. సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ ఈఎంటీ కిషన్, పైలట్ ముజాఫర్ ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందించారు. అనంతరం ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రికి తరలించారు.

## అటవీ భూమిలో గుడిసెలు 35 మంది గిరిజనులపై కేసు

**జన్నారం, ఆగస్టు 9 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండలం, ఇంధన్‌పల్లి అటవీ రేంజ్, సోనాపూర్ తండా, కంపార్ట్మెంట్ నంబర్ 249లో అక్రమంగా గుడిసెలు వేసిన 35 మంది గిరిజనులపై ఎస్సై అనూష శనివారం కేసు నమోదు చేశారు. ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ యు గ్రామానికి చెందిన ఈ గిరిజనులు అక్రమంగా గుడిసెలు వేయడమే కాకుండా, తొలగించమని చెప్పిన బీట్ ఆఫీసర్ సంతోష్ పై దాడి చేశారని తెలిపారు. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకుకేసు నమోదు చేసినట్లు ఎస్సై అనూష వెల్లడించారు.

## బైకు చోరీ.. సీసీ కెమెరాల్లో దృశ్యాలు

**మంచిర్యాల, ఆగస్టు 9 (ప్రభాత సమాచారం)**
క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని గద్దెరాగడి బాలాజీ టౌన్షిప్ కాలనీలో భూమయ్యకు చెందిన బైకు చోరీకి గురైంది. ఈ ఘటనపై బాధితుడు శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీసీ కెమెరాల్లో బైకు చోరీ జరిగిన దృశ్యాలు రికార్డు అయినట్లు బాధితుడు తెలిపాడు. ఈ సంఘటన పట్టణంలో కలకలం సృష్టించింది.

## ఆరుగురిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు

**చెన్నూర్, ఆగస్టు 9 (ప్రభాత సమాచారం)**
చెన్నూర్ మున్సిపల్ కార్యాలయం వద్ద పోలీసుల ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్యామ్ పటేల్ తెలిపారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ టుటౌన్ సీఐ కరుణాకర్ బదిలీ



**ఆదిలాబాద్, ఆగస్టు 9 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ పోలీస్ మల్టీజోన్ 1 విభాగంలో 8మంది సిఐలను, 8మంది సర్కిల్ ఇన్స్పెక్టర్లను బదిలీ చేస్తూ శనివారం రాత్రి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఆదిలాబాద్ టుటౌన్ సిఐగా పనిచేస్తున్న సిహెచ్ కరుణాకర్ రావును భూపాలపల్లి జిల్లా ములుగు డివిజన్‌లోని ఘన్‌పూర్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. ఘన్‌పూర్‌లో కొత్తగా పోలీసు స్టేషన్‌ను ఏర్పాటు చేయగా నూతనంగా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఆయన స్థానంలో మెదక్ సిసిఎస్‌లో పనిచేస్తున్న ఇన్స్పెక్టర్ నాగరాజు ఆదిలాబాద్ టుటౌన్‌కు బదిలీపై రానున్నారు. మల్టీ జోన్ 1లో పోస్టింగ్ కోసం ఎదురుచూస్తున్న ఇన్స్పెక్టర్ తాళ్లసాయి కుమార్ నిర్మల్ డిసిఆర్బి ఇన్స్పెక్టర్‌గా బదిలీపై రానున్నారు. బదిలీ అయిన సిఐలు వెంటనే విధుల్లో చేరాలని ఐజి ఉత్తర్వులు జారీ చేశారు.

## దోస్త్ రిపోర్టింగ్ గడువు పొడిగింపు



**ఆదిలాబాద్, ఆగస్టు 9 (ప్రభాత సమాచారం)**
డిగ్రీ ఆన్‌లైన్ ప్రవేశాల కోసం నిర్వహించే దోస్త్ 2025-26 స్పెషల్ ఫేజ్ గడువును పొడిగించినట్లు దోస్త్ కన్వీనర్ ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. స్పెషల్ ఫేజ్‌లో సీట్లు పొందిన విద్యార్థులు ఆగస్టు 6 వరకు రిపోర్టింగ్ చేయాల్సి ఉండగా, ఆగస్టు 12వరకు పొడిగించామని తెలిపారు.

# ప్రేమ విఫలమై యువతి ఆత్మహత్య

**ఆసిఫాబాద్, ఆగస్టు 9 (ప్రభాత సమాచారం)**



ప్రియుడు పెళ్లికి నిరాకరించడంతో.. ప్రియురాలు మనస్థాపంతో ఆత్మహత్య చేసుకున్న సంఘ టన శనివారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో చోటు చేసుకుంది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సిర్పూర్ యు మండలంలోని పవార్ గూడ గ్రామానికి చెందిన పగ్గుబాయితో. దేవాపూర్ గ్రామానికి చెందిన టేకం శ్రీనివాస్ గత ఏడాది కాలం నుంచి ప్రేమించుకు న్నారు. ఇదే క్రమంలో పెళ్లి చేసుకోవాలని ప్రియురాలు కోరగా.. ప్రియుడు నిరాకరించడంతో మనస్థాపానికి గురై పగ్గుబాయి శనివారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ గంగారాం పేర్కొన్నారు.

# గొల్లఘూట్ వాసుల బురద కష్టాలు



**తాంసి, ఆగస్టు 9 (ప్రభాత సమాచారం)**
వర్షాలు గొల్లఘూట్ గ్రామస్థులకు కష్టాల్ని తెచ్చిపెట్టాయి. మండలంలోని ఈ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి కొద్దిపాటి వర్షం పడగానే పూర్తిగా బురద మయమై రాకపోకలకు ఆటంకాలుగా మారాయి. ఈ గ్రామానికి రోడ్డు లేక ఆర్టీసీ బస్సును ఎరగవు. ఇప్పటివరకు ఆటోలు, ద్విచక్ర వాహనాలే ప్రధాన రవాణా మార్గం. కానీ వర్షాల నేపథ్యంలో ఆ ఆటోలు కూడా రావడం లేదని వాపోతున్నారు. ద్విచక్రవాహనదారులు పడుతూ.. లేస్తూ, దారికి తగిలే రాళ్లు, రప్పల వల్ల గాయాలపాలు అవుతున్నారు . ముఖ్యంగా వృద్ధులు, విద్యార్థులు, గర్భిణులు మరింత కష్టాల పాలవుతున్నారు. సంబంధిత అధికారులకు రోడ్డు సమస్యను విన్నవించినా, వినతులు అందచేసినా పరిష్కారానికి మాత్రం చొరవచూపడం లేదు. వర్షాకాలం రాగానే ప్రతి సంవత్సరం ఇలాగే కష్టాల్ని ఎదుర్కోవాల్సి వస్తుందంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాధారణ రోజుల్లోనూ ఈ దారి ఇబ్బందిగానే ఉంటుంది. వర్షం కురిస్తే మాత్రం బురదలో కాళ్లు కదలడం కష్టమవుతుంది. పెద్ద పెద్ద వాహనాలు రాకపోవడంతో బయటకు వెళ్లే అవకాశం లేక ఇళ్లకే పరిమితం కావాల్సి వస్తుందని గ్రామస్థులు వాపో తున్నారు. స్వాతంత్రం వచ్చి 70 ఏళ్లు దాటిన కనీసం గ్రామా నికి బీటీ రోడ్డు లేదని వాపోతున్నారు. వెంటనే గ్రామానికి బీటీ రోడ్డు సౌకర్యం కల్పించి గ్రామస్థుల చిరకాల వాంఛ తీర్చాలని కోరుతున్నారు.

# 78 ఏళ్ల వృద్ధురాలిపై.. యువకుడి లైంగిక దాడి

**ఆదిలాబాద్, ఆగస్టు 9 (ప్రభాత సమాచారం)**
78 ఏళ్ల వృద్ధురాలిపై ఇరవై ఏళ్ల వయసున్న యువకుడు మానవ మృగంలా ప్రవర్తించి అఘాయిత్యానికి పాల్పడిన ఘటన వెలుగుచూసింది. పట్టణంలో యాచన చేస్తూ బతుకున్న ఓ వృద్ధురాలు గురువారం రాత్రి శివాజీ కూడలి సమీపంలో రహదారి పక్కన నిద్రించింది. ఆ సమయంలో ఒక యువకుడు వచ్చి ఆమె నోట్లో వస్త్రాలు కుక్కి పక్కనున్న చీకటి సందులోకి తీసుకెళ్లి చంపేస్తానంటూ బెదిరించి అత్యాచారం చేయటంతో పాటు ఎత్తి కిందపడేశాడు. బాధితురాలి తలకు గాయం కావటంతో పాటు శరీరంపై సైతం గాయాలైనట్లు తెలిసింది. అపస్మారక స్థితిలో ఉన్న ఆమెను స్థానికులు, 108 అంబులెన్స్ సిబ్బంది రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఈ అమానవీయ ఘటనను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తీవ్రంగా పరిగణించినట్లు తెలిసింది. అక్కడున్న సీసీ ఫుటేజీలను పరిశీలించాలని పోలీసులను ఆదేశించినట్లు సమాచారం. ఈ విషయమమై వన్టౌన్ ఇన్స్పెక్టర్ బి. సునిల్ కుమార్ ప్రశ్నించగా బాధితురాలి కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.



## తమ్ముడికి రాఖీ కట్టి హెల్మెట్ అందించి

**ఆదిలాబాద్, ఆగస్టు 9 (ప్రభాత సమాచారం)**
ఎప్పుడు ప్రజా సమస్యల కోసం పరితపించే తన తమ్ముడు వాహన ప్రయాణ సమయంలో ఎలాంటి ప్రమాదాలకు గురికాకుండా ఉండాలని కోరుతూ రక్షా బంధన్ సందర్భంగా తమ్ముడికి అక్క హెల్మెట్‌ను అందజేశారు. యువజన కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రూపేష్‌కి శనివారం రాఖీ కట్టిన అతని అక్క సునీత తమ్ముడి రక్షణ కోసం హెల్మెట్‌ను అందించింది. రాఖీ పండగ సందర్భంగా తన అక్క రాఖీ కట్టి హెల్మెట్ భహుకరించడంతో ఆమె నిర్ణయానికి ఆశ్చర్యపోయిన ఆయన హర్షం వ్యక్తం చేస్తూ, తన అక్కకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి పాదాభివందనం చేసాడు.

## అటవీ భూమి ఆక్రమణదారులపై చర్యలు

### ఎఫ్డీవో సుశాంత్ బోల్డే

**ఆసిఫాబాద్, ఆగస్టు 9 (ప్రభాత సమాచారం)**
అటవీ భూ ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎఫ్డీవో సుశాంత్ బోల్డే అన్నారు. శనివారం కాగజ్‌నగర్ అటవీ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లా డా. కల్లి ఫారెస్ట్ రేంజ్‌లో 2 వేలకు పైగా అటవీ భూములు ఆక్రమణకు గురయ్యారని. కర్జెల్లి గ్రామంలో సుమారు 350 కుటుంబాలు ఉండగా. అందులో 50 కుటుంబాల వద్ద 1 వెయ్యి ఎకరాల పైగా అటవీ భూమును ఆక్రమించి. అక్రమంగా సాగు చేస్తున్నట్లు గుర్తించామని తెలిపారు. అమాయక రైతులకు ఎలాంటి ఇబ్బంది కలిగించడం లేదని చెప్పుకొచ్చారు. అడవుల సంరక్షణతోనే వన్యప్రాణుల మనుగడ సాధ్యమవు తుందని. ఇందుకు స్థానిక ప్రజలు సహకరించాలని కోరారు.

# రాఖీ కట్టించుకుని వస్తుండగా రోడ్డు ప్రమాదంలో తమ్ముడి మృతి

### బైక్‌ను ఢీకొట్టిన కంటెయినర్ లారీ - నిజామాబాద్ జిల్లా నవీపేట్ వద్ద ఘటన -మృతుడు బాసరకు చెందిన యువకుడు

**ముథోల్, ఆగస్టు 9 (ప్రభాత సమాచారం)**
రాఖీ పండగ రోజు విషాదం నెలకొన్నది. సోదరి వద్దకు వెళ్లి రాఖీ కట్టించుకుని తిరిగి వెళ్తుండగా ఓ యువకుడు మృతిచెందారు. నిర్మల్ జిల్లా బాసర గ్రామానికి చెందిన వర్గంటి సాయినాథ్, కవిత దంపతుల కుమారుడు సాయిబాబా(19) నిజామాబాద్‌లో ఉంటున్న అక్కతో రాఖీ కట్టించుకునేందుకు స్కూటీపై వచ్చాడు. రాఖీ కట్టించుకుని తిరిగి వస్తుండగా నవీపేట మండలం జగ్గారావుఫారం వద్ద కంటెయినర్‌ను వెనుక నుంచి ఢీకొట్టారు. సాయిబాబా తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందగా, అతని స్నేహితుడు అర్వింద్‌కు స్వల్ప గాయాలయాయి. ములుగు జిల్లా తాడ్వాయి మండలం కొడిశాలకు చెందిన మొగిలిపల్లి కృష్ణ, పద్మ దంపతులు(45)శనివారం అంకంపల్లికి బైక్‌పై వెళ్లారు.





# మహేశ్ సినిమాపై రాజమౌళి పోస్ట్..

ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ అభిమానులు ఎదురుచూస్తోన్న చిత్రం #ssmb29. మహేశ్ బాబు హీరోగా రాజమౌళి దర్శకత్వంలో రానున్న ఈ సినిమా నుంచి నేడు అప్‌డేట్ వస్తుందని అభిమానులు ఆశించారు. వారిని ఉద్దేశించి దర్శకధీరుడు పోస్ట్ పెట్టారు. మహేశ్ ప్రీలుక్ ఫొటోను పంచుకున్నారు. దీని పూర్తి లుక్‌ను నవంబర్‌లో రివీల్ చేస్తామని చెప్పారు.నేడు ఈ సూపర్‌స్టార్ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా నుంచి అప్‌డేట్ పంచుకుంటారని ఫ్యాన్స్ భావించారు. వారిని ఉద్దేశిస్తూ రాజమౌళి ప్రత్యేక పోస్ట్ పెట్టారు. "మేం ఈ సినిమా షూటింగ్‌ను ఇటీవలే ప్రారంభించాం. దీనిపై మీ అందరి ఆసక్తి చూసి ఎంతో ఆనందంగా ఉంది. ఇది చాలా భారీస్థాయిలో రానుంది. కేవలం ప్రెస్‌మీట్ పెట్టి లేదా కొన్ని ఇమేజ్‌లు విడుదల చేయడం వల్ల స్టోరీకి పూర్తిస్థాయిలో న్యాయం చేయలేము. దీన్నిభారీఎత్తున రూపొందిస్తున్నాం. నవంబర్ 2025లో మహేశ్ లుక్‌ను విడుదల చేస్తాం. గతంలో ఎప్పుడూ చూడని విధంగా దీన్ని రూపొందిస్తున్నాం. మీరంతా సహకరిస్తారని ఆశిస్తున్నాం" అని పేర్కొన్నారు.ఇక ఈ పోస్ట్‌కు రాజమౌళి #GlobeTrotter అనే హ్యాష్ ట్యాగ్‌ను జోడించారు. అంటే ఇందులో హీరోని ప్రపంచవ్యాప్తంగా విస్తృతంగా ప్రయాణించే వ్యక్తిగా చూపించనున్నట్లు పరోక్షంగా చెప్పినట్లు తెలుస్తోంది. ఎన్నోఏళ్ల తర్వాత ఈ సినిమా (SSMB29) నుంచి అప్‌డేట్ వచ్చేసరికి అటు మహేశ్ అభిమానులతో పాటు ఇటు సినీ ప్రియులంతా సంబరపడుతున్నారు. దీంతో క్షణాల్లోనే ఈ హ్యాష్ ట్యాగ్ ఎక్స్‌లో ట్రెండింగ్‌లోకి వచ్చింది.తన పుట్టినరోజు సందర్భంగా విషెస్ చెప్పిన అభిమానులకు మహేశ్ బాబు (Mahesh Babu) ధన్యవాదాలు తెలిపారు. ఆయనకు విషెస్ చెప్పిన అభిమానుల నుంచి సినీ ప్రముఖుల వరకూ అందరూ #SSMB29 అప్‌డేట్‌ను కోరారు. దీంతో ఆయన స్పందించారు. రాజమౌళి సినిమాలో తన లుక్ కోసం తాను కూడా ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. 'మీలాగే నేను కూడా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నా. నవంబర్‌లో మీతో పాటు నేను కూడా ఎంజాయ్ చేస్తా' అంటూ పోస్ట్ పెట్టారు



# డబ్బింగ్ పూర్తిచేసిన బాలకృష్ణ

'అఖండ 2: తాండవం'తో దసరా బరిలో సందడి చేయనున్నారు నందమూరి బాలకృష్ణ. ఆయన కథానాయకుడిగా నటించిన ఈ చిత్రాన్ని బోయపాటి శ్రీను తెరకెక్కించారు. ఎం తేజస్విని సమర్పణలో రామ్ ఆచంట, గోపీ ఆచంట సంయుక్తంగా నిర్మించారు. సంయుక్తా మేనన్ కథానాయిక. ఆది పినిశెట్టి, హర్షా లి మల్హోత్రా కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా సెప్టెంబరు 25న విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే నిర్మాణానంతర పనుల్ని చకచకా పూర్తి చేసే పనిలో పడింది చిత్రబృందం. దీనిలో భాగంగా బాలకృష్ణ తన పాత్రకు సంబంధించిన డబ్బింగ్‌ను పూర్తి చేసినట్లు చిత్ర వర్గాలు శుక్రవారం ప్రకటించాయి. సీజీ వర్క్, రీ రికార్డింగ్‌తో పాటు మిగతా సాంకేతిక పనులన్నీ నెలాఖరు కల్లా పూర్తవుతాయని వెల్లడించాయి. ఇప్పటికే చెప్పిన తేదీకే సినిమా విడుదల కానున్నట్లు మరోసారి స్పష్టత ఇచ్చింది చిత్రబృందం. ఆధ్యాత్మిక అంశాలతో ముడిపడి ఉన్న ఈ మాస్ యాక్షన్ థ్రిల్లర్‌లో బాలయ్య రెండు పాత్రల్లో అలరించనున్నారు. ఈ చిత్రానికి సంగీతం: తమన్, ఛాయాగ్రహణం: సి.రాంప్రసాద్, సంతోశ్ డిటాకే.

# టాలెంట్ ఉన్నా అవకాశాలు రావు

సినీ నేపథ్యం లేకపోతే ఇండస్ట్రీలో అవకాశాలు రావడం కష్టమన్నారు నటి మౌనీరాయ్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. వినోద పరిశ్రమలో బయటి వ్యక్తులు ఎదుర్కొంటోన్న సవాళ్ల గురించి ప్రస్తావించారు. ప్రతిభ ఉన్నప్పటికీ అవకాశాలు రావన్నారు. వాటిని పొందడం ఎంతో కష్టమన్నారు."సినీ నేపథ్యం లేకపోతే మనం ఎంత పెద్ద సినిమాలో నటించినప్పటికీ ఉపయోగం ఉండదు. బయటి వ్యక్తులకు అవకాశాలు ఇవ్వరు. వీటి కోసం ఎప్పుడూ పోరాటం చేస్తూనే ఉండాలి. అందుకే నేను చిన్న ఆఫర్ వచ్చినా ఉపయోగించుకుంటాను. సినీ నేపథ్యం లేకపోయినప్పటికీ ఆడిషన్స్ నిర్వహించి వారికి కూడా అవకాశం ఇవ్వాలని ఎవరికీ అనిపించదు. నేను ఇన్ని సినిమాల్లో చేసినప్పటికీ ఇప్పటికి కూడా ఆడిషన్స్ ఇస్తూనే ఉన్నాను" అని చెప్పారు. బ్రహ్మాస్త్ర తర్వాత తనకు ఎన్నో అవకాశాలు వస్తాయని అనుకున్నట్లు తెలిపారు. కానీ, ఆ సినిమా విజయం తనకు ఛాన్సులు తీసుకురాలేదని చెప్పారు.





# పూల చీరలో అందాల జాన్వీ

ఇండస్ట్రీలో అడుగు పెట్టినప్పటి నుంచి సాలిడ్ కమర్షియల్ హిట్ లేకున్నా, మంచి బ్రేక్ పడకున్నా జాన్వీ కపూర్ వరుస సినిమా ఆఫర్లను దక్కించుకోవడంకు కారణం ఆమె అందం అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇండస్ట్రీలో ఆమె అందంతో పాటు అభినయంతో ఆకట్టుకుంటుంది అనే పేరు ఉంది. కానీ హిట్ లేక పోవడంతో అభిమానులు నిరుత్సాహం వ్యక్తం చేస్తున్నారు. త్వరలో విడుదల కాబోతున్న పరమ్ సుందరి సినిమాతో జాన్వీ కపూర్ బాలీవుడ్‌లో మొదటి కమర్షియల్ బ్రేక్ ను దక్కించుకోబోతుంది అనే నమ్మకంను చాలా మంది వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో అందాల జాన్వీ కపూర్ రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా స్టార్ హీరోయిన్స్ కి తగ్గకుండా మంచి క్రేజ్ ను దక్కించుకుంటూ ఉంది. అందుకే జాన్వీ కపూర్ ఎప్పుడు ఫోటోలు షేర్ చేసినా వైరల్ అవుతూ ఉంటాయి. జాన్వీ కపూర్‌ను ఇలా చీర కట్టులో చూస్తే చాలా బాగుందని నెటిజన్స్ అంటున్నారు. భీగీ సారి లో చూసిన ప్రేక్షకులు ఇప్పుడు ఈ పూల చీరలో చూడండి అన్నట్లుగా జాన్వీ కపూర్ ఈ ఫోటోలను షేర్ చేసింది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి చీర కట్టు కావడంతో ఈ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. సోషల్ మీడియాలో ఎప్పటి లాగే జాన్వీ కపూర్ అందాల ఆరబోత ఫోటోలు వైరల్ అవుతున్నాయి. అయితే ఈసారి పరమ్ సుందరి సినిమా కి మరింత ప్రమోషన్ దక్కే విధంగా ఈ ఫోటోలు ఉన్నాయని అంటున్నారు. జాన్వీ కపూర్ ఈ చీర కట్టులో నెవ్వర్ బిఫోర్ అన్నట్లుగా ఉందని కూడా పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.





# ఉట్నూర్‌లో అంగరంగ
# వైభవంగా ఆదివాసీ దినోత్సవం

**ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించాలి - ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా పిలుపు**

**ఉట్నూర్, ఆగస్టు 9 (ప్రభాత సమాచారం)**

ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని శనివారం ఉట్నూర్‌లోని కుమ్రం భీం కాంప్లెక్స్‌లో అంగరంగ వైభవంగా నిర్వహించారు.అధికారికంగా నిర్వహించిన ఈ వేడుకలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా, జిల్లా ఎస్. పి. అఖిల్ మహాజన్, ఏఎస్పీ కాజల్ సింగ్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి అంబాజీ హాజరై కొమురం భీమ్ విగ్రహం వద్ద సంప్రదాయ బద్ధంగా ప్రత్యేక పూజలు నిర్వహించి భీమ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలు ప్రపంచ ప్రసిద్ధి పొందయని, దేశంలో ఆదివాసీల సంస్కృతి చాలా గొప్పదని, సంప్రదాయాలను కాపాడుకుంటూ భావితరాలకు అందించాలని తెలిపారు. వ్యవసాయ సాగులో ఒకే పంట కాకుండా పంట మార్పిడి విధానాన్ని పాటిస్తూ పంటల సాగు చేయాలని, ప్రధానమంత్రి జన్ మన్ పథకం ద్వారా ప్రతి పివిటిజి గిరిజనులకు, ఒంటరి మహిళలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. సాగునీటి సమస్యలు లేకుండా బాధ్యత తీసుకుంటామని, అన్ని గిరిజన ఆశ్రమ పాఠశాలలలో ఆంగ్ల మాధ్యమంలో బోధనను ప్రవేశపెట్టడం జరిగిందని, తద్వారా విద్యార్థులు జేఈఈ మెయిన్స్, ఐ ఐ టి వంటి మరెన్నో ఉన్నత రంగాలలో రాణించేందుకు సులువుగా ఉంటుందని తెలిపారు. ప్రధానమంత్రి జన్ మన్ పథకం ద్వారా 180 అంబులెన్స్ లను పి.వి.టి.జి. గ్రామాలలో ఏర్పాటు చేయడం జరిగిందని, రోడ్లు నిర్మించడం జరిగిందని తెలిపారు. గిరిజన గ్రామాలలో గుట్కాలు, మద్యపానం నిషేధించే విధంగా సహకరించాలని ప్రజలను కోరారు. ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలు మరువలేనివని, ఎంతో ప్రాధాన్యత కలిగి ఉన్నాయని, వీటిని భావితరాలకు గుర్తుండే విధంగా చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ప్రధానమంత్రి జన్ మన్ పథకం ద్వారా విద్య, వైద్యం, సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ద్వారా పి.వి.టి.జి గిరిజనులకు అందించడం జరుగుతుందని తెలిపారు. ఆదివాసీల సంప్రదాయ బద్ధమైన పూజలు, గుస్సాడీ నృత్యాలు, డోలు వాయిద్యాలతో కొమురం భీం ప్రాంగణం హోరెత్తింది. ఈ కార్యక్రమంలో ఎపిఓ.(పి.వి.టి.జి.) మెస్రం మనోహ, పేసా కోఆర్డినేటర్ వసంత్ రావు, సర్ మేడిలు, ఆదివాసి సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.























# ఆదివాసీ సంస్కృతిని భావితరాలకు అందిద్దాం

- సంస్కృతిని కాపాడుకోవాలి
- ఆదివాసీ పోరాట యోధులను స్మరించుకోవాలి
- ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు గొప్పవి
- గిరిజనాభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం కృషి
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, ఆగస్టు 9 (ప్రభాత సమాచారం)**

ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయాలు ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందాయని, ఎంతో గొప్పతనం కలిగిన సంస్కృతిని కాపాడి భావితరాలకు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మంచిర్యాల పట్టణంలోని వైశ్య భవన్ లో ఏర్పాటు చేసిన ఆదివాసీ దినోత్సవ వేడుకలకు హాజరైన జిల్లా కలెక్టర్, ఆదివాసి సంఘాల నాయకులకు గిరిజన సంప్రదాయ నృత్యాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిన ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. ఆదివాసి, గిరిజనుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. గిరిజనులకు విద్య, వైద్యం అందించడంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, గిరిజన ప్రాంతాలలో ప్రభుత్వం పాఠశాలలను అభివృద్ధి చేసి సకల సదుపాయాలు కల్పించి గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించడం జరుగుతుందని, గిరిజన యువత పిల్లలు పాఠశాలలకు క్రమం తప్పకుండా వచ్చేలా అవగాహన కల్పించాలని తెలిపారు. గిరిజన ప్రాంతాలలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, గిరిజన మహిళలు, పిల్లల సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.





గిరిజన ప్రాంతాలకు రహదారుల సౌకర్యం కల్పించి ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని తెలిపారు. ఆదివాసీ దినోత్సవం సందర్భంగా గిరిజనులు ప్రదర్శించిన సంప్రదాయ నృత్యాలు అందరిని అలరించాయి. శనివారం రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని బాలికలు జిల్లా కలెక్టర్‌కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ఆదివాసి సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం

## రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ చైర్మన్ తిరుపతి





**దండేపల్లి, ఆగస్టు 9 (ప్రభాత సమాచారం)**

ఆదివాసుల సంక్షేమం కేవలం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని రాష్ట్ర గిరిజన ఆర్థికభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి వెల్లడించారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా శనివారం దండేపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మా ట్లాడుతూ జల్, జమీన్ జంగల్‌ను నమ్ముకొని జీవనం సాగిస్తున్న ఆదిమా గిరిజనులకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ముందుగా మండలంలోని తాళ్ళపేట, ముత్యంపేట లో గల గిరిజన ఆరాధ్య దైవం కుంరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి పాదయాత్రతో దండేపల్లికి చేరుకొని కుంరం భీమ్ చిత్ర పటానికి ఘన నివాళులు అర్పించి ఆదివాసి జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆదివాసి సభ నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిల్లా ఆదివాసీ సేన అధ్యక్షుడు పెంద్రం శ్రీనివాస్, ఆదివాసి నాయకులు జంగు, సోము, ఆడాయి కాంతారావు, మంగం మాన్కు తదితరులు పాల్గొన్నారు.






# సౌరవిద్యుత్ ఉత్పాదకతకు కసరత్తు

## వీసీలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**మంచిర్యాల, ఆగస్టు 9 (ప్రభాత సమాచారం)**

రాష్ట్రంలో సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి (ఎనర్జీ) నవీన్ మిట్టల్, రెడ్ కో సి.ఎం.డి., ఎస్.పి.డి.సి.ఎల్. సీఎండీ సింగరేణి కాలరీస్ సిఎండిల తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సోలార్ సిస్టం ఇన్స్టాలేషన్‌పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఇందు కొరకు రాష్ట్రంలోని ప్రభుత్వ భవనాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు, ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములు, ఆర్ఓఎఫ్ఆర్ భూముల వివరాల తో నిర్ణీత నమూనా ప్రకారం నివేదిక రూపొందించి వారం రోజులలోగా సమర్పించాలని తెలిపారు. జిల్లాల లో గల ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల భవనాల రూఫ్ టాప్ పై సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ వహించి అన్ని జిల్లాల కలెక్టర్లు వారంలోగా సంబంధిత వివరాలను ఎనర్జీ డిపార్ట్మెంట్ కు పంపించాలని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాలలోని 6 లక్షల 17వేల ఎకరాలలో సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ఈ క్రమంలో 3 సంవత్సరాల లోపు ప్రక్రియ పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ స్థలాల వివరాలను నిర్ణీత నమూనాలో అందించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామన్నారు.

# అల్లోలకు రాఖీ కట్టిన సోదరి

**నిర్మల్, ఆగస్టు 9 (ప్రభాత సమాచారం)**

మాజీమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేతఇంద్రకరణ్ రెడ్డికి ఆమె సోదరీ రక్షాబంధన్ పురస్కరించుకొని శనివారం రాఖీని కట్టారు. అన్నా చెల్లెల అనుబంధానికి ప్రతి రాఖీ పండుగకు ఇంద్రకరణ్ రెడ్డికి సోదరీమణులు రాఖీలు కట్టడం శుభాకాంక్షలు తెలపడం జరుగుతుంది.



### భీమారం ఐటీడీఏ ఉద్యాన

# నర్సరీలో చెట్ల బహిరంగ వేలం

## ఉట్నూర్ ప్రాజెక్ట్ అధికారిణి ఖుష్బూ గుప్తా



**భీమారం, ఆగస్టు 9 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా భీమారంలోని ఐటిడిఎ ఉద్యాన నర్సరీలోని వివిధ రకాల చెట్లను బహిరంగ వేలం వేస్తున్నట్లు ఐటిడిఎ ఉట్నూర్ ప్రాజెక్ట్ అధికారిణి ఖుష్బూ గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. నర్సరీని బలోపేతం చేయటానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని, దీనిలో భాగంగా మామిడి, సపోటా చెట్లను ఒక మీటర్ ఎత్తులో నరికి మళ్ళీ అంట్లు కట్టనున్నామని తెలిపారు. మామిడి, సపోటా చెట్ల తో పాటు వెదురు, సరుగుడు, దుర్సినం, అశోక, తుమ్మ, ఆయిల్ పామ్, వేప, చింత, నేరేడు, ఉసిరి మొదలైన చెట్లు ఉన్నాయని, వీటిని నరికి మొద్దులను తీస్కొని పోవటానికి ఆగష్టు 13 నాడు భీమారం ఉద్యాన నర్సరీలో బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల రైతులు, వ్యాపారస్తులు, వ్యక్తులు ఆగష్టు 13వ తేదీనవెనక్కి తిరిగి చెల్లింపని రూ. 3,000/- దారావత్తు కట్టి వేలంలో పాల్గొనాలని కోరారు. మరిన్ని వివరాలకు భీమారం ఉద్యాన నర్సరీ సాంకేతిక అధికారి బి.రాజేంద్ర ప్రసాద్‌ను 9703333111 సంప్రదించాలన్నారు.

### 13వతేదీలోగా రైతు బీమా

# దరఖాస్తు చేసుకోవాలి

**ఆదిలాబాద్, ఆగస్టు 9 (ప్రభాత సమాచారం)**

జిల్లా పరిధిలోని కొత్త పట్టా పాస్ బుక్‌లు కలిగిన రైతులు ఆగస్టు 13వ తేదీలోపు రైతు బీమాకు దరఖాస్తు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ స్వామి సూచించారు. 2024-25 సంవత్సరంలో జూన్ 5వ తేదీ వరకు కొత్తగా పాస్‌బుక్‌లు పొందిన రైతులు రైతు భీమా పథకం 2025 పాలసీ సంవత్సరంలో చేరడానికి దరఖాస్తు అవసరమని తెలిపారు. జిల్లాలోని 21 మండలల 101 రైతు వేదికల్లో 2025 సంవత్సరానికి గాను రైతు భీమా నమోదు కార్యక్రమాన్ని సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులు చేపడతారు అని తెలిపారు. ఇంతకుముందు పాస్‌బుక్ ఉన్న రైతు బీమా నమోదు చేసుకొని 18 నుండి 59 సంవత్సరాలలోపు వయస్సు గల పథకదారులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఇంతకుముందు నమోదు చేసుకున్న రైతులు ఎలాంటి దరఖాస్తు అవసరం లేదని తెలిపారు. అలాగే ఇంతకుముందు సంవత్సరాలలో రైతు భీమా నమోదు చేసుకున్నా ఇప్పుడు మార్పులు చేసుకోవలసిన రైతులు ఆగష్టు 12వ తేదీ లోపు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి మార్పులు చేయించుకోవచ్చని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.